రుణమాఫీలో సమస్యలను పరిష్కరిస్తున్నాం

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

జనగామ, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ) : పంట రుణాలమాఫీలో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని వ్యవసాయ శాఖ, బ్యాంక్, సహకార సంఘాల అధికారులకు జూమ్ మీటింగ్ నిర్వహించారు. రుణమాఫీ అయిన రైతులకు సాంకేతిక కారణాలతో వారి అకౌంట్లలో నగదు జమ కాని విషయమై కారణాలు పరిశీలించాలన్నారు. బ్యాంకు అకౌంట్లకు, సరైన ఆధార్ లింక్ కాకపోవడం, కుటుంబ నిర్ధారణ జరగాల్సి ఉండడం, పట్టాదారు పాస్ పుస్తకం లేకపోవడం, తీసుకున్న రుణానికి అసలు కన్నా వడ్డీ ఎక్కువ ఉండడం వంటి కారణాలతో డబ్బులు జమ కాలేదని తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో సమస్యలున్న రైతులు ఆధార్, బ్యాంక్ అకౌంట్‌ను పరిశీలించాలని ఆయన సూచించారు. దీనిపై రైతులు మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

విద్యతోనే ఉన్నత శిఖరాల అధిరోహింపు

పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి శ్రీనివాస్‌గౌడ్

జనగామ, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ) : విద్యతోనే ఎంతటి వారైనా ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కౌండిన్య పరపతి సంఘం ఆధ్వర్యంలో కుర్రెముల యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల ప్రతిభ పురస్కారాల వేడుకల్లో డీపీవో స్వరూపతోపాటు ఆయన పాల్గొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10/10 మార్కులు సాధించిన గౌడ విద్యార్థులకు నగదు పారితోషికాలతో పాటు జ్ఞాపికలు అందజేశారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అనేక మంది ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. ఇందుకు నిదర్శనమే జనగామ ప్రాంతానికి చెందిన ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం అని వివరించారు. నగదు పురస్కారాలు అందుకున్న వారిలో నవ్య, కిషోర్, హర్షిత, నితిన్, కే వర్ధిని, పీ భావన, సాయికిరణ్ ఉన్నారు. ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన ఐలయ్య, చొక్కయ్య, సుధాకర్, సిద్దిమల్లయ్య, ఏ నగేశ్, డీ రమేశ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు కన్న పరశురాములు, రాంప్రసాద్, పెద్ది వెంకట నారాయణ గౌడ్, మేకపోతుల ఆంజనేయులు, అంబటి రాజయ్య, విజయకుమార్, దూడల రమేశ్, అంబటి అంజయ్య, మాచర్ల ప్రభాకర్, రాజబోస్, బూరుగు శ్రీనివాస్, బైరాగోని శ్రీనివాస్ పాల్గొన్నారు.



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

మృతుడి కుటుంబానికి రాజయ్య పరామర్శ

లింగాలఘనపురం; ఆగస్టు 16 : మండలంలోని గుమ్మడవెల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గోసంగి శ్రీనివాస్ శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. మరోవైపు బీఆర్ఎస్ గ్రామ శాఖ నుంచి రూ.12,500 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో దండిగ సత్యనారాయణ, గువ్వల రవి, గోసంగి కిష్టయ్య, గండి మంగవ్వయాదగిరి, ఉడుగుల భాగ్యలక్ష్మి, గట్టగల్ల శ్రీహరి, హరికృష్ణ, చందు, రవి, మల్లయ్య, కత్తుల రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువశక్తి యువజన సంఘం ఏర్పాటు.

యువజన సంఘం నూతన కార్యవర్గం

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 16 : సమాజ సేవలో భాగస్వామి అయ్యేందుకు యువ శక్తి యువజన సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు నెహ్రూ యువజన సంఘం అవార్డు గ్రహీత, యువజన సంఘం నాయకుడు సింగపురం రవి తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం ఆయన వెల్లడించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ఎస్సీ కాలనీకి చెందిన యువకులతో సంఘం ఏర్పాటు చేశామన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా మాదాసి వరుణ్, ఉపాధ్యక్షుడిగా కలకోట నివాస్, సంయుక్త కార్యదర్శిగా నీరలి బన్ని, ప్రధాన కార్యదర్శిగా ఆరూరి నితిన్, కార్యవర్గ సభ్యులుగా నిశాంత్, అర్షిత్, అన్వేష్, విజేత్, యశ్వంత్, సునిల్‌ను ఎన్నుకున్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో పోలీసుల ప్రతిభ

ఎస్సై వినయ్‌కుమార్, పీసీ కుమార్

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 16 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయిలో 18 విభాగాలకు సంబంధించిన ఉద్యోగులతో జరిగిన క్రికెట్ పోటీల్లో జనగామ జిల్లా పోలీసులు రెండో స్థానంలో నిలిచారని ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. క్రికెట్ టోర్నమెంట్‌లో స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్ నుంచి తనతో పాటు కానిస్టేబుల్ కుమార్ పాల్గొన్నాడని వివరించారు. రెండో స్థానంలో నిలిచిన తమకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై వినయ్ కుమార్, కానిస్టేబుల్ కుమార్‌ను సీఐ జీ వేణు అభినందించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : సీపీఐ

బచ్చన్నపేట, ఆగస్టు 16 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జనార్దన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న తహసిల్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించాలని ప్రజలను కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రోగులు ఫుల్.. వైద్యులు నిల్

- పాలకుర్తి దవాఖానలో పేషెంట్ల పడిగాపులు
- కలెక్టర్ ఆదేశాలతో తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారులు

పాలకుర్తిలోని ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ల కోసం ఎదురు చూస్తున్న రోగులు

పాలకుర్తి రూరల్, ఆగస్టు 16: అసలే వర్షాకాలం.. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబుతున్న వేళ.. ప్రభుత్వ దవాఖానకు రోగులు పెద్ద సంఖ్యలో వస్తున్నా డాక్టర్లు సకాలంలో రాకపోవడంతో మైరుగైన వైద్యం అందని దుస్థితి మండల కేంద్రంలో నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన పాలకుర్తి మండల కేంద్రంలోని 30 పడకల దవాఖానను గత బీఆర్ఎస్ పాలనలో 50 పడకలకు పెంచారు. వైద్యం సైతం మెరుగుపర్చడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు వస్తున్నారు. అయితే రోగులకు సకాలంలో వైద్యం అందించాల్సిన డాక్టర్లు మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సీహెచ్‌సీకి కేవలం ఒక డాక్టర్ మాత్రమే ఉండగా, పీహెచ్‌సీ ఇద్దరు డాక్టర్లు మాత్రమే ఉన్నారు. శుక్రవారం సీహెచ్‌సీ, పీహెచ్‌సీలో ఏ ఒక్క డాక్టర్ కూడా లేకపోవడం గమనార్హం. దీంతో రోగులు వైద్య సిబ్బందిపై విరుకుపడ్డారు. ఉదయం 10 గంటలైనా డాక్టర్లు విధులకు హాజరు కాకపోవడడంతో పలువురు రోగులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సీహెచ్‌సీ దవాఖానలో కనీసం 10 మంది డాక్టర్లు, 14 మంది స్టాఫ్ నర్సులు, పీహెచ్‌సీ దవాఖానలో ఆరుగురు డాక్టర్లు, ఎనిమిది మంది స్టాఫ్ నర్స్‌లు ఉండాలని అధికారులు చెబుతున్నారు. కానీ ఇందుకు విరుద్ధంగా దవాఖాన మొత్తం కలిపి ముగ్గురు డాక్టర్లు ఉండడంతో రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఆరు గ్రామాల్లో పల్లె దవాఖానలు ఉండగా కేవలం రెండు గ్రామాల్లోనే సేవలు అందుతున్నాయి. మిగతా నాలుగు గ్రామాల్లో పల్లె దవాఖానల్లో స్టాఫ్ లేదని వాపోతున్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం తహసీల్దార్ పార్నంది శ్రీనివాస్ దవాఖానను తనిఖీ చేశారు. అప్పుడు డాక్టర్లు ఎవరూ లేరని రోగులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై తహసీల్దార్ అదనపు కలెక్టర్‌కు ఫోన్‌లో విషయాన్ని వివరించగా జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. వెంటనే జిల్లా వైద్యాధికారి రవీందర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రమౌళి పాలకుర్తిలోని ప్రభుత్వ దవాఖానను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. దవాఖానలో డాక్టర్ల కొరత ఉందని త్వరలోనే నియమిస్తామన్నారు. వైద్యులు సమయ పాలన పాటించాలని సూచించారు. నిబంధనలు పాటించని డాక్టర్లు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట జిల్లా ఉప వైద్యాధికారి సుధీర్, భాస్కర్, సిద్ధార్థరెడ్డి, అనిల్, లెనిన్, స్ఫూర్తి స్పందన ఉన్నారు.

బచ్చన్నపేట దవాఖాన తనిఖీలో వైద్యులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

నలుగురు వైద్యులకు షోకాజ్ నోటీసులు..

బచ్చన్నపేట : వైద్యాధికారులు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీని, కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. సీహెచ్‌సీ, పీహెచ్‌సీలో మొత్తం తొమ్మిది మంది వైద్యులుండగా, వీరిలో ఐదుగురు మాత్రమే విధులకు హాజరయ్యారు. మిగిలిన నలుగురు గైర్హాజర్ కావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తుంటే గ్రామీణ ప్రాంతాల్లోని వైద్యులు నిర్లక్ష్యం వహించడం ఏమిటని ప్రశ్నించారు. వైద్యులు సెలవులో ఉన్నారని చెప్పగా, నలుగురికి ఒక్కసారిగా సెలవులు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాల్సిన సిబ్బంది ఇలా నిర్లక్ష్యం చేయడం ఏమిటన్నారు. గ్రామాల్లో జ్వర సర్వే వివరాలను అందించాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, డీఈవో రాము, డీజీసీవో గౌసియాబేగం, నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో మల్లికార్జున్, ఏస్‌వో గీత పాల్గొన్నారు.

సభ్యీ కేంద్రం నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ) : మహిళా, శిశు, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా సఖీ కేంద్రం నిర్వహణ కోసం అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖతో పాటు సఖీ కేంద్రంలో పనిచేయడానికి దరఖాస్తులు అందించాలన్నారు. పూర్తి సమాచారం కోసం https://jangaon. telangana.gov.in/ వెబ్‌సైట్‌ను పరిశీలించి సంబంధిత డాక్యుమెంట్లతో దరఖాస్తును ఈనెల 23న సాయంత్రం 5గంటల లోపు అందజేయాలని కోరారు.

వినియోగాదరులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

నర్మెట, ఆగస్టు 16 : నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించాలని ట్రాన్స్ కో ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో నర్మెట, తరిగొప్పుల మండలాల విద్యుత్ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వేణుమాదవ్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బిల్లుల వసూళ్లు వందశాతం పూర్తి చేయాలన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ లక్ష్మీనారాయణ, ఏడీఈ మనోహర్, ఏఈ నర్సింహ పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన

విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 16 : ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో రాణించిన డివిజన్ కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థులను గురువారం జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా అభినందించారు. దీనికి సంబంధించిన వివరాలను కోమళ్ల హైస్కూల్ హెచ్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న దారణ సత్యప్రకాశ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్స వేడుకల్లో విద్యార్థులను కలెక్టర్ అభినందించారని ఆయన పేర్కొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ పాఠశాలకు చెందిన కడమంచి అక్షర, చైతన్య, వాసవి,శివాంజలి, సౌమ్య, హర్షిత తోపాటు అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్‌చార్జి, గైడ్ టీచర్‌గా తాను పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి విద్యార్థులను అభినందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో, అధికారులకు ప్రశంసా పత్రాలు

ఆర్డీవో డీఎస్ వెంకన్నకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అవార్డు అందించారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా చేతుల మీదుగా ఆర్డీవో వెంకన్నతోపాటు తహసీల్దార్ వెంకటేశ్వర్లు అవార్డులు అందుకున్నారు. కాగా బెస్ట్ పీఆర్ ఏఈగా రామకృష్ణారావు, స్వచ్ఛదనం- పచ్చదనంలో స్టేషన్ ఘన్‌పూర్ , చాగల్లు, రాఘవాపూర్ గ్రా మాల పంచాయతీ కార్యదర్శులు ఏదునూరి సత్యం, లింగయ్య, అనురాధ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విద్యాశాఖలో బెస్ట్ ప్రిన్సిపాల్‌గా మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ మాధవీలత, ఆరోగ్యశాఖలో డీపీఎంవో మురహరి, తాటికొండ ఏఎన్ఎం నాగమణి, విద్యుత్ శాఖలో శివునిపల్లి జేఎల్‌యం వెంకటేశ్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి మృతి

నర్మెట, ఆగస్టు 16 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై నగేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి శ్రీహరి(60) ఈ నెల 13న జనగామ నుంచి మోటార్‌సైకిల్‌పై నర్మెటకు వస్తున్నాడు. ఈ క్రమంలో హన్మంతాపూర్ సమీపంలో కన్నెబోయినగూడెం గ్రామానికి చెందిన దరావత్ లవన్ ట్రాలీ ఆటోను అజాగ్రత్తగా నడుపుతూ బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో శ్రీహరి తలకు తీవ్ర గాయాలవడంతో చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో చేర్చగా శుక్రవారం మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతురాలి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

125 కిలోల బియ్యం అందజేస్తున్న మిత్రులు

చిల్పూరు, ఆగస్టు 16 : మండలంలోని కొండాపూర్‌కు చెందిన మోతె వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో 2008-2009 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 125 కిలోల బియ్యం అందించారు. 2010- 2011 పదో తరగతికి చెందిన బ్యాల మిత్రుడి తల్లి మృతి చెందగా మరికొంద రు రూ.8 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గాలి ప్రవీణ్, బాల్య మిత్రులు లోడం సంపత్, నేరళ్ల రవి, వెలిశాల అనిల్, ముత్యాల సురేశ్, లింగబోయిన నరేశ్, జక్కుల శ్రీను, పురమని రవి, జక్కుల శ్రీకాంత్, ఇట్టబోయిన సాంబరాజు, గుండబోయిన మహేశ్, పొలె రత్నకర్, ఇట్టబోయిన రాజు, కూరపాటి కిరణ్, రవి, నవీన్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు : సీఐ

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 16 : మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ జీ వేణు అన్నారు. శుక్రవారం జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు స్థానిక రైల్వే స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. సీఐ వేణు మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వినయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకుర్తిలో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు

స్టేషన్‌ఘన్‌పూర్ ఆలయంలో మహిళల పూజలు

నర్మెట సాయిబాబా ఆలయంలో మహిళలు

ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ పూజలు

బచ్చన్నపేట మార్కండేయస్వామి ఆలయంలో..

తరిగొప్పులలోని గీత మందిరంలో పూజలు

నర్మెట/బచ్చన్నపేట/తరిగొప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్/పాలకుర్తి/చిల్పూరు, ఆగస్టు 16: శ్రావణ రెండో శుక్రవారం సందర్భంగా జిల్లాలోని ఆలయాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. తెల్లవారుజామునే తలంటు స్నానమాచరించి పసుపుకుంకుమలతో ఇళ్లను ఆలంకరించారు. అర్చకుల నేతృత్వంలో లక్ష్మీదేవికి పూజలు చేశారు. పూలు, పండ్లు, పసుపు, కుంకుమలతో వాయినాలు ఇచ్చారు. నర్మెటలోని పంచ ఆలయాల ఆవరణలోని సంతోషిమాత దేవాలయంలో ప్రయాగ నాగభూషణశర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. బచ్చన్నపేటలోని శివభక్త మార్కండేయస్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతాలు జరిగాయి. పూజారి గణపురం ఆనంద్ నేతృత్వంలో అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. తరిగొప్పులలోని శ్రీకృష్ణుడి గీత మందిరం, చెన్నకేశవ ఆలయంలో మహిళలు లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి కృష్ణానంద నేతృత్వంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగబండి రాజేశ్వరి, గోలి ధనలక్ష్మి, ఎదునూరి లక్ష్మి,బత్తుల శ్రావణి, నాగబండి స్వప్న, కొండం పద్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, దామెర ప్రభుదాస్, చెన్నూరి సంజీవ, అంకం రాజారాం పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని తిరుమలనాథ స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కలకోట రామానుజాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు ఆలయాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాలు కొనసాగించారు. జఫర్‌గఢ్‌లోని శివాలయంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం, పసుపు కుంకుమలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమల, సమత, అంబిక, శ్రావ్య, శ్వేత, మాధవి, ధనమ్మ, లావణ్య, శోభ పాల్గొన్నారు. పాలకుర్తిలోని సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మహిళలు వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. చండీకాదేవి అమ్మవారికి పంచామృత అభిషేకం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి అనిల్‌కుమార్, మత్తగజం నాగరాజు పాల్గొన్నారు. చిల్పూరులోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీదేవి ప్రతిమలతో 110 మంది మహిళలు వరలక్ష్మి వ్రతాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు, మాజీ దేవస్థానం డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మీ- మోహన్‌చారి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లకు వెళ్తున్న మహిళలు

కంటిచూపు లోపించిన వారికి ఆపరేషన్లు

దేవరుప్పుల, ఆగస్టు 16 : కంటి చూపు లోపించిన వారికి లయన్స్‌క్లబ్ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నట్లు దేవరుప్పుల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. వారం రోజుల క్రితం గ్రామంలో 14 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. వీరిలో ఆరుగురిని హైదరాబాద్‌కు తరలించి ఆపరేషన్ చేయిస్తున్నట్లు నర్సింహారెడ్డి పేర్కొన్నారు. కంటి చూపు మందగించిన వారు లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు, విజన్ కేర్ ఇన్‌చార్జి ఈదునూరి వీరారెడ్డిని సంప్రదిస్తే ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బూత్కూరు అశోక్‌రెడ్డి, కోశాధికారి గోలి పెద ఉప్పల్‌రెడ్డి, విజన్‌కేర్ ఇన్‌చార్జి ఈదునూరి వీరారెడ్డి పాల్గొన్నారు

అసిస్టెంట్ లైన్‌మెన్లుగా పదోన్నతులు

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 16 : జూనియర్ లైన్‌మెన్ నుంచి అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పదోన్నతి పొందిన వారికి ట్రాన్స్‌కో డీఈ హుస్సేన్‌నాయక్ శుక్రవారం ఉత్తర్వుల కాపీలను అందించారు. స్థానిక సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ సబ్ డివిజన్‌లో 16 మంది, పాలకుర్తి సబ్ డివిజన్‌లో 12 మంది జూనియర్ లైన్‌మెన్లు అసిస్టెంట్ లైన్‌మెన్లుగా పదోన్నతి పొందారని డీఈ తెలిపారు. ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసి వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ వంశీ, ఏఈలు పులి చంద్రమోహన్, రమేశ్, లైన్ ఇన్‌స్పెక్టర్లు నీలం ఐలేశ్, యాదగిరి, లైన్‌మెన్లు పెద్దిరెడ్డి, లకావత్ కాలురాం, సుధాకర్ పాల్గొన్నారు.

విద్యార్థినికి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కమల్‌హాసన్

హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

రఘునాథపల్లి, ఆగస్టు 16 : మండల కేంద్రంలోని బాలికల హాస్టల్ విద్యార్థినులకు శుక్రవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ కమల్‌హాసన్ వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ ప్రమీల, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, పండరి, ఏఎన్ఎం సంధ్యారాణి పాల్గొన్నారు.

రుణమాఫీ మెసేజ్‌లు రాక రైతుల ఆవేదన

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 16 : రూ.2 లక్షలల